**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 21-06-2017.**

# <u>బస్టాండ్‌లో బ్యాగ్‌ను దొంగిలించిన నేరస్థుడు అరెస్ట్</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన సమాచారం మేరకు గవర్నర్‌పేటలోని రాజగోపాలాచారి వీధిలో అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.... ది.02.06.2017న రాత్రి సమయంలో మచిలీపట్నంకు చెందిన ఒక వ్యక్తి కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో విజయవాడ నుండి మచిలీపట్నం వెళ్ళడానికి బస్సు ఎక్కిన సమయంలో బస్సులో తన బ్యాగ్‌ను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు ఇచ్చిన రిపోర్టు మేరకు ఫిర్యాదును స్వీకరించిన కృష్ణలంక పోలీసులు కేసు నమోదు చేసుకుని తదుపరి దర్యాప్తు నిమిత్తం సి.సి.యస్. పోలీసులకు అప్పగించారు.

ఈ క్రమంలో సి.సి.యస్ పోలీసులు ఫిర్యాదిదారుని వద్ద నుండి వివరాలు సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా బస్టాండ్‌లో ఉన్న సి.సి.ఫుటేజిలను ఆధారంగా చేసుకుని అనుమానితులపై నిఘాను ఏర్పాటు చేశారు. ఈ నిఘా క్రమంలో ది.21.06.2017న గవర్నర్‌పేటలోని రాజగోపాలాచారి వీధిలో అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్దనుండి సుమారు రూ.3 లక్షల (7 ½ కే.జి.ల వెండి) విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

నిందితుడు గుంటూరు జిల్లా, మాచర్లకు చెందిన ఖేతావత్ చంద్రనాయక్ (38సం॥) ఇతను యం.ఏ. బి.ఈ.డి. చదువుకున్నాడు. ఇతనికి భార్య ఇద్ధరు పిల్లలు ఉన్నారు. ఇతను చదువు పూర్తిఅయిన తరువాత తన ఊరిలో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ఈ క్రమంలో క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాట వంటి చెడు వ్యసనాలకు అలవాటుపడి జల్సాలు చేసేవాడు. తన జల్సాలకు ఏవిధంగానైనా ఎక్కువ డబ్బులు సంపాధించాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. తన ఊరిలో దొంగతనం చేస్తే అందరికి తెలిసిపోతుందని గుంటూరు నుండి విజయవాడ వచ్చి బస్టాండ్‌లో ఒక వ్యక్తి బ్యాగ్‌తో బస్సు ఎక్కి టికెట్టు తీసుకోవడానికి బయటకు వెళ్ళిన సమయంలో అదే అదునుగా చేసుకుని బ్యాగ్‌ను దొంగిలించి పారిపోయినాడు.

తరువాత అందులో ఉన్న డబ్బులతో జల్సాలు చేసినాడు. ఈ రోజు అనగా ది.21.06.2017న తన వద్ద ఉన్న దొంగసొత్తు వెండిని అమ్ముకుని జల్సాలు చేద్దామనే ఉద్ధేశంతో విజయవాడ రాజగోపాలాచారి వీధి వద్దకు వచ్చిన సమయంలో సి.సి.యస్ పోలీసులు నిందితుడిని అదుపులోనికి తీసుకుని విచారించి నిందితుడి వద్దనుండి సుమారు రూ.3 లక్షల (7 ½ కే.జి.ల వెండి) విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

--- xx ---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 21.06-2017.**

# <u>రాత్రి సమయంలో దారి దోపడీకి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి సుమారు రూ. 500 చోరీ సొత్తు మరియు ఆటో స్వాధీనం.***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న విజయవాడ, అయోధ్యనగర్, రాఘవేంద్ర థియేటర్ సమీపంలో నలుగురు వ్యక్తులు అనుమానంగా తిరుగుతున్నట్లు వచ్చిన పక్కా సమాచరం మేరకు సి.సి.యస్ పోలీసు వారు వెళ్ళగా వారి రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఆ నలుగురు నిందితులు కలసి ది.18.06.2017న విజయవాడ, అజిత్‌సింగ్ నగర్, డాబాకొట్ల సెంటర్‌లో గల పెట్రోల్ బంకులో ఆటోలో పడుకున్న ఒక వ్యక్తిని కాళ్ళు, చేతులు పట్టుకుని బలవంతంగా ఆ వ్యక్తి జేబులోని రూ.500 లాక్కుని దోపిడీకి పాల్పడినట్లు వెల్లడించడంతో ఆ నలుగురిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.500 చోరీ సొత్తును వారు దోపిడీకి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే....నిందితులు గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన (1) ఎల్లంకి సందీప్ (28 సం॥) (2) అమృత సురేష్ (19 సం॥), (3) గుర్రాల కళ్యాణ్ (19 సం॥), విజయవాడ, ప్రకాష్ నగర్‌కు చెందిన (4) తాడి దుర్గా ప్రసాద్ (34 సం॥) ఈ నలుగురు స్నేహితులు, వీరు ఆటో నడుపుకుని, పెయింటింగ్ పనిచేసి జీవిస్తారు. వీరు నలుగురు మద్యం, జూదం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడి జల్సాలు చేయడానికి డబ్బు లేకపోవడంతో ఏదైనా నేరం చేసి సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ నలుగురు కలసి ది.18.06.2017వ తేది ఎపి16టిసి 5946 గల ఆటోలో వచ్చి అజిత్‌సింగ్ నగర్, డాబాకొట్ల సెంటర్‌వద్ద పెట్రోల్ బంకులో ఆటోలో పడుకున్న ఒక వ్యక్తిని కాళ్ళు, చేతులు పట్టుకుని బలవంతంగా ఆ వ్యక్తి జేబులోని రూ.500 దోపిడీకి పాల్పడి అక్కడ నుండి ఎపి16టిసి5946 ఆటోలో పారిపోయినారు.

ఈ రోజు ది.21.06.2017వ తేది విజయవాడ, అయోధ్యనగర్, రాఘవేంద్ర థియేటర్, సమీపంలో అనుమానంగా తిరుగుతున్నట్లు సి.సి.యస్. పోలీసు వారికి రాబడిన పక్కా సమాచరం మేరకు ఆ నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.500 చోరీ సొత్తును, దోపిడీ చేయడానికి ఉపయోగించిన ఎపి16టిసి5946 నెంబరు గల ఆటోను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--- xx ---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ. 21.06-2017.**

# <u>తెల్లవారు జామున దారి దోపడీకి మరియు స్నాచింగ్‌కు పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి 2-సెల్ ఫోన్‌లు, ఒక బంగారపు చైన్ వాటి విలువ సుమారు రూ. 50 వేలు మరియు యాక్టీవా బండి స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న విజయవాడ, బందరు రోడ్డు, పటమట, ఈ–సేవ సమీపంలో ముగ్గురు వ్యక్తులు అనుమానంగా తిరుగుతున్నట్లు వచ్చిన పక్కాసమాచరం మేరకు సి.సి.యస్ పోలీసు వారు వెళ్ళగా, పోలీసు వారిని చూచి పారిపోయేందుకు ప్రయత్నించిన ఆ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఆ ముగ్గురు నిందితులు కలసి ది.17.06.2017న విజయవాడ, పటమట పరిధిలో పంటకాలవ రోడ్డు సమీపంలో మరియు ప్రసాదంపాడు ఏరియాలలో తెల్లవారు జామున వాకింగ్‌కు వచ్చు వారిని కొట్టి వారి వద్దనుండి సెల్ ఫోన్‌లు మరియు బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కుని దోపిడీకి మరియు స్నాచింగ్‌కు పాల్పడినట్లు వెల్లడించడంతో ఆ ముగ్గురిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి 2–సెల్ ఫోన్‌లు, ఒక బంగారు చైన్ వాటి విలువ మొత్తం రూ.50 వేల చోరీ సొత్తును మరియు వారు దోపిడీకి మరియు స్నాచింగ్‌కు ఉపయోగించిన యాక్టివా బండిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే....నిందితులు విజయవాడ, పెనమలూరు మండలం, పోరంకి గ్రామానికి చెందిన (1) పూల సాయి నరేంద్ర (22 సం॥) మార్బుల్ పనిచేస్తాడు, (2) తోట శ్రీను (19 సం॥) లారీ క్లీనర్‌గా పనిచేస్తాడు, (3) కేలావత్ లక్ష్మణ్ కుమార్ (19 సం॥) ఇంటర్ చదివి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు, ఈ ముగ్గురు స్నేహితులు. వీరు మద్యం, జూదం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడి జల్సాలు చేయడానికి డబ్బులు చాలక తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఈ ముగ్గురు కలసి ది.17.06.2017వ తేది ఎపి07బివై 1560 గల యాక్టివా బండి పై పటమట పంటకాలువ రోడ్డులో తిరుగుతూ తెల్లవారు జామున వాకింగ్ వచ్చు వారిని ఎంచుకుని వారి వద్దనుండి బలవంతంగా కొట్టి 2–సెల్ ఫోన్‌లు మరియు పటమట, ప్రసాదంపాడు, సాయిబాబా గుడి సమీపంలో వాకింగ్‌కు వచ్చిన ఒక వ్యక్తి మెడలోని ఒక బంగారు చైన్‌ను బలవంతంగా లాక్కుని అక్కడ నుండి యాక్టివా బండిపై పారిపోయినారు.

ఈ రోజు ది.21.06.2017వ తేది విజయవాడ, బందరు రోడ్డు, పటమట, ఈ–సేవ సమీపంలో ముగ్గురు అనుమానంగా తిరుగుతున్నట్లు సి.సి.యస్ పోలీసు వారికి రాబడిన పక్కాసమాచరం మేరకు ఆ ముగ్గురు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2–సెల్ ఫోన్‌లు, ఒక బంగారు చైన్‌ను వాటి విలువ మొత్తం రూ.50 వేలు గల చోరీ సొత్తు, మరియు దోపిడీకీ మరియు స్నాచింగ్ చేయడానికి ఉపయోగించిన ఎపి07బివై 1560 నెంబరు గల యాక్టివా బండిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --

## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 21.06-2017.**

## మోటారు వాహనాలు మరియు ఇళ్ళలో దొంగతనాలకు పాల్పడే ఇద్దరు జువనైల్స్

***వారి వద్ద నుండి సుమారు 1,25,000 విలువచేసే 2 మోటారు సైకిళ్ళు , 72 గ్రా॥ బంగారం స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న సి.సి.యస్ పోలీసు వారు వివిధ ప్రదేశాలలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ క్రమంలో గవర్నర్‌పేట పరిధిలోని అలంకార్ సెంటర్ సమీపంలో మోటారు వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న జువనైల్స్‌ను అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో సదరు వ్యక్తులు మోటారు వాహనాలు మరియు ఇళ్ళల్లో చోరీ చేసినట్లు వెల్లడవడంతో, వీరిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి మొత్తం సుమారు 1,25,000 విలువచేసే, 2 మోటారు సైకిళ్ళను, 72 గ్రా॥ బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే..... విజయవాడ, మధురానగర్ మరియు వాంబే కాలనీకి చెందిన ఇద్దరు జువైనల్స్ స్నేహితులు. వీరు పెయింటింగ్ పని, పూలమార్కెట్‌లో పనిచేస్తూ గత కొంతకాలంగా చెడు వ్యసనాలకు అలవాటు పడి, సంపాదించిన డబ్బులు సరిపోక, తమ జల్సాలకు డబ్బులు సరిపోకపోవడంతో ఏవిధంగానైనా డబ్బులు సంపాదించి జల్సాలు చేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా ఇళ్ళ వద్ద పార్కింగ్ చేసి ఉన్న మోటారుసైకిళ్ళను మారుతాళాలతో దొంగిలించేవారు.

ఈ విధంగా నిందితులు దొంగిలించిన మోటారు సైకిళ్ళపై రాత్రి సమయంలో తిరుగుతూ తలుపులు తెరిచి ఉన్న ఇళ్ళలోకి ప్రవేశించి బంగారం దొంగిలించేవారు. ఈ క్రమంలో వీరు ఈ సంవత్సరం జూన్ నెలలో అజిత్‌సింగ్ నగర్ మరియు సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో 2 మోటారు సైకిళ్ళను మరియు సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 72 గ్రా॥ బంగారం దొంగిలిచారు.

ఈ రోజు వాటిల్లోని ఒక మోటారు సైకిల్‌ను అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనే ఉద్ధేశంతో మోటారుసైకిల్‌పై అలంకార్ సెంటర్ వైపు వెళ్ళు సమయంలో సి.సి.యస్ పోలీసుల వాహనతనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిచగా వీరిని అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి 1,25,000 విలువ చేసే, 2 మోటారు సైకిళ్ళను, 72 గ్రా॥ల బంగారం స్వాధీనం చేసుకుని వీరిని జువనైల్స్ హోమ్‌కు పంపడం జరిగింది.

---xx---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 21.06-2017.**

# మోటారు వాహనాల చోరీలకు పాల్పడే నిందితుడి అరెస్ట్

***వారి వద్ధ నుండి సుమారు రూ. 2 లక్షల విలువగల, 10 మోటారు సైకిళ్ళు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న సి.సి.యస్ పోలీసు వారు వివిధ ప్రదేశాలలో వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ క్రమంలో సత్యనారాయణపురం పరిధిలోని బి.ఆర్.టి.యస్ ఫుడ్ జంక్షన్ సమీపంలో మొటారు వాహనంపై అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో సదరు వ్యక్తి మోటారు వాహనాలు చోరీ చేసినట్లు వెల్లడవడంతో, అరెస్ట్ చేసి, అతని వద్దనుండి మొత్తం సుమారు 2 లక్షల విలువైన 10 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే ...

నిందితుడు విజయవాడ మధురానగర్‌కు చెందిన ఆతలూరి హనుమంతరావు అలియాస్ అంజి (38సం॥). ఇతను గత కొంతకాలంగా మున్సిపల్ కార్పోరేషన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిన వాటర్ ట్యాంక్ వద్ద సప్లయర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అతను చెడు వ్యసనాలకు అలవాటు పడి జల్సాలు చేసేవాడు. ఈ క్రమంలో తన జల్సాలకు వచ్చిన డబ్బులు సరిపోకపోవడంతో ఏవిధంగానైనా డబ్బులు సంపాధించి జల్సాలు చేయాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా రోడ్డుపై మరియు ఇళ్ళ వద్ద పార్కింగ్ చేసి ఉన్న మోటారు సైకిళ్ళను ఒకటి లేదా రెండు రోజులు గమనించి తరువాత మారుతాళాలతో దొంగిలించేవాడు.

ఈ విధంగా నిందితుడు గత సంవత్సరం ఫిబ్రవరి నెల నుండి ఇప్పటి వరకు విజయవాడలోని భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో–2, మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో–1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో–2, అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో–1, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో–1, గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో–1, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో–1 మరియు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో–1 మొత్తం 10 మోటారు సైకిళ్ళను దొంగిలిచాడు.

ఈ రోజు వాటిల్లోని ఒక మోటారుసైకిల్‌ను అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనే ఉద్ధేశంతో దానిపై రామవరప్పాడు వైపు వెళ్ళు సమయంలో సి.సి.యస్ పోలీసుల వాహనతనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిచగా ఇతనిని అదుపులోనికి తీసుకుని విచారించి నిందితుడి వద్ద నుండి మొత్తం 2 లక్షల విలువైన 10 మోటారుసైకిళ్ళను స్వాధీనం చేసుకుని అరెస్టుచేయడం జరిగింది.

--- xx ---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 21.06-2017.**

# రాత్రి సమయంలో కేబుల్ ఆఫీసులో షటర్ తాళం పగలగొట్టి నేరానికి పాల్పడిన నిందితుడు అరెస్ట్

***వారి వద్ద నుండి సుమారు రూ. 2 లక్షల 50 వేల విలువగల, స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్ స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న సి.సి.యస్ పోలీసు వచ్చిన పక్కాసమాచారం మేరకు విజయవాడ, చిట్టినగర్, సొరంగం వద్ద అనుమానంగా తిరుగుతున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో సదరు వ్యక్తి స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్ చోరీ చేసినట్లు వెల్లడవడంతో, అరెస్ట్ చేసి, అతని వద్దనుండి మొత్తం సుమారు 2 లక్షల 50 వేల విలువైన స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే.... నిందితుడు విజయవాడ, అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన రాపోలు చరణ్ రాజేష్ (23 సం॥) గత కొంతకాలంగా సిమ్ కార్డు మార్కెటింగ్ చేసుకుని జీవించేవాడు. తన స్నేహితుడు అయిన అజిత్‌సింగ్ నగర్, లూనా సెంటర్‌కు చెందిన ఫణి కుమార్ కేబుల్ ఆఫీసులో పనిచేస్తాడు, ఈ క్రమంలో ఇద్దరు చెడు వ్యసనాలకు అలవాటు పడి జల్సాలు చేసేవారు. ఈ క్రమంలో వారి జల్సాలకు సంపాదించిన డబ్బులు సరిపోకపోవడంతో ఏవిధంగానైనా డబ్బులు సంపాధించి జల్సాలు చేయాలనుకున్నారు. అనుకున్నదే తడవుగా ది.24.05.2017వ తేది ఫణికుమార్ పనిచేసే భవానీపురం, లలితానగర్‌లో గల కేబుల్ ఆఫీస్‌లో రాత్రిసమయంలో ఆఫీసు షట్టరు తాళాలు పగలకొట్టి ఆఫీసులోకి ప్రవేశించి ఆఫీసులోని స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్ దొంగిలించడం జరిగింది .

ఈ రోజు దొంగిలించిన స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్‌ను అమ్ముకుని వచ్చిన డబ్బులతో జల్సాలు చేద్దామనే ఉద్ధేశంతో చిట్టినగర్, సొరంగం వైపు వెళ్ళు సమయంలో సి.సి.యస్ పోలీసుల వాహనతనిఖీని గమనించి పారిపోవడానికి ప్రయత్నించిన సమయంలో అదుపులోనికి తీసుకుని విచారించి నిందితుడి వద్ద నుండి మొత్తం సుమారు 2 లక్షల 50 వేల విలువైన స్ప్లైజింగ్ ఎక్యుప్‌మెంట్ మిషన్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది. వీరిలో ఫణీకుమార్ పరారీలో ఉన్నాడు.

---xx---

## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది. 21.06-2017.**

## <u>రాత్రి సమయంలో తాళం పగలకొట్టి నేరానికి పాల్పడిన నిందితుల అరెస్ట్</u>

***సుమారు రూ. 2 లక్షల విలువగల, చోరీసొత్తు, కరెంట్ వైర్ కాయిల్స్, సిగరేట్టు పెట్టెలు, రీచార్జి కూపన్స్, నెయ్యి ప్యాకెట్స్ మరియు నగదు స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న సి.సి.యస్ పోలీసు వారికి వచ్చిన పక్కా సమాచారం మేరకు విజయవాడ, సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి నందు ప్రభాస్ కాలేజ్ సమీపంలో అనుమానంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో సదరు వ్యక్తులు విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడవడంతో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి మొత్తం సుమారు 2 లక్షల విలువైన చోరీ సొత్తు అనగా కరెంట్ వైర్ కాయిల్స్, సిగరెట్ పెట్టెలు, రీఛార్జి కూపన్స్, నెయ్యి ప్యాకెట్స్ మరియు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే....నిందితులు విజయవాడ క్రొత్త రాజరాజేశ్వరీపేటకు చెందిన (1) దాసరి దుర్గారావు అలియాస్ పిల్లి కళ్లు (20 సం॥లు) (2) మిండాల ఏసుబాబు అలియాస్ చిన్నకొత్తెం (21 సం॥లు) గత కొంతకాలంగా కూలిపనులు చేసుకుని జీవించేవారు వీరు ఇద్దరు స్నేహితులు, ఈ క్రమంలో ఇద్దరు చెడు వ్యసనాలకు అలవాటు పడి జల్సాలు చేసేవారు. ఈ క్రమంలో వారి జల్సాలకు సంపాదించిన డబ్బులు సరిపోకపోవడంతో చిన్నచిన్న దొంగతనాలు చేసి ఆ డబ్బులతో జల్సాలు చేసేవారు. ఇద్దరు నిందితులపై గతంలో సత్యనారాయణపురం మరియు అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లలో పలు దొంగతనం కేసులు నమోదు కాగా ఆయా కేసుల్లో నిందితులు జైలుకు వెళ్లడం జరిగింది.

నిందితులు ఇద్దరు కలసి రాత్రి సమయాల్లో నగరంలో వివిధ ప్రాంతాల్లో సంచరిస్తూ తాళాలు వేసి ఉన్న షాపు షట్టర్‌లను పగులగొట్టడం ద్వారా, క్రొత్తగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లలో ఎలక్ట్రికల్ వస్తువులను మరియు రాత్రి సమయాల్లో తాళాలు వేసి ఉన్న ఇళ్ళ తాళాలు పగులగొట్టి దొంగతనాలు చేసేవారు.

ఈ నేపథ్యంలో ది.21.06.2017న సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధి ప్రభాస్ కళాశాల వద్ద దొంగిలించిన సొత్తును విక్రయించేందుకు ప్రయత్నం చేస్తున్న సమయంలో సి.సి.యస్ పోలీసులకు అందిన పక్కా సమాచారంతో వీరిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి మొత్తం సుమారు 2 లక్షల విలువైన చోరీసొత్తు కరెంట్ వైర్ కాయిల్స్, సిగరేట్టు పెట్టెలు, రీచార్జి కూపన్స్, నెయ్యి ప్యాకెట్స్ మరియు నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--- xx ---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.21-06-2017.**

# <u>భూవివాదంలో హత్యాయత్నానికి పాల్పడిన ఏడుగురి నిందితులు అరెస్ట్</u>

ది.06.06.2017వ తేదిన విజయవాడ రూరల్, జక్కంపూడి పంచాయితీ, షాబాద్ గ్రామానికి చెందిన లక్కింశెట్టి రంగారావు (39సం॥లు) అను వ్యక్తి టూటౌన్ పోలీసుస్టేషన్‌కు వచ్చి టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జక్కంపూడి పంచాయితీ, షాబాద్ గ్రామంలో మరియు వేమవరం గ్రామంలో పొలాలు ఉన్నట్లు, వాటి గురించి ఫిర్యాదికి తన బాబాయి అయిన జమలయ్యకు మధ్య గొడవలు జరుగుతున్నట్లు ఈ విషయమై తన బాబాయి అయిన జమలయ్య కొంతమంది వ్యక్తులను కిరాయికి మాట్లాడి చంపటానికి ప్రయత్నించినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీసు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

వివరాల్లోకి వెళ్ళితే.....విజయవాడ రూరల్, జక్కంపూడి పంచాయితీ, షాబాద్ గ్రామానికి చెందిన లక్కింశెట్టి రంగారావు (39సం॥లు)కు జక్కంపూడి పంచాయితీ, షాబాద్ గ్రామంలో మరియ వేమవరం గ్రామంలో పోలాలు ఉన్నట్లు, వారి అన్నదమ్ముల మరియు అన్నదమ్ముల కొడుకుల మధ్య గొడవలు జరుగుతున్నట్లు ఈ క్రమంలో జమలయ్య తను రైతుబజారులో పనిచేసే తోటి మల్లెల రాజేష్ సహకారంతో కొంతమందిని కిరాయికి మాట్లాడి ది.06.06.2017వ తేది రాత్రి సమయంలో రంగారావు బైకుపై ఆఫీసు నుండి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలో గుర్తు తెలియని వ్యక్తులు కాపుకాసి పాములకాలువ దాటిన తరువాత దర్గా దగ్గరలో అతనిపై కర్రలతో దాడిచేసినారు.

అంతటి రంగారావు వారినుండి తప్పించుకుని టూటౌన్ పోలీసు వారికి ఫిర్యాదు ఇవ్వగా టూటౌన్ పోలీసు వారు దర్యాప్తు ప్రారంభించి ఎవరుమీద అనుమానం ఉన్నది అని విచారించి రంగారావు పనిచేస్తున్న పుష్పా హోటల్ వద్ద పని చేయుచున్న మనీప్లస్ అసోసియేట్ ఆఫీస్ వద్ద పోలీసు వారికి వచ్చిన సమాచారం మేరకు సి.సి. నిడివిలోని వ్యక్తులు మరియు రంగారావుపై దాడిచేసిన వ్యక్తులుగా గుర్తించడమైనది.

ఈ క్రమంలో ది.21.062017వతేది రంగారావుపై దాడిచేసిన వ్యక్తులు (1) లక్కింశెట్టి జమలయ్య (57 సం॥లు) (2) మల్లెల రాజేష్ (24 సం॥లు) (3) సారికుక్కల మోహన ప్రసాద్ అలియాస్ పెద్దరాజ (30 సం॥లు) (4) మేడా సురేష్ (25 సం॥లు), (5) చీపు అనీల్ కుమార్ (21 సం॥లు) (6) కంపా పవన్‌కుమార్ (19 సం॥లు) (7) ప్రకృత్తి రమణబాబు (24 సం॥లు) అరెస్ట్ చేసి దాడి చేయడంలో వీరు ఉపయోగించిన మోటారు సైకిల్ ఏపి16 టిఎక్స్ 2253లను సీజ్ చేయడమైనది. ---xx---

**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేదీ. 21.06-2017.**

# <u>దారి దోపడీకి పాల్పడిన నలుగురు నిందితుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి సుమారు రూ. 800 చోరు సొత్తు స్వాధీనం.***

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.21.06.2017న విజయవాడ సిటీ బి.ఆర్.టి.యస్ రోడ్డులో, నున్న వైపు పోవు రోడ్డులో సి.సి.యస్ పోలీసుల రాకను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన నలుగురిలో ఇద్దరు హిజ్రాలను ఒక ఆడ మనిషిని మరియు ఒక మగ మనిషిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో ఆ నలుగురు నిందితులు కలసి ది. 13.06.2017న సుందరయ్య నగర్ నుండి బి.ఆర్.టియస్ రోడ్డులో మోటారు బైక్ పై వస్తున్న వ్యక్తిని కొట్టి, అతిన్ని బెదిరించి దోపిడీకి పాల్పడినల్ల వెల్లడించడంతో ఆ నలుగురిని అరెస్ట్ చేసి, వారి వద్దనుండి రూ.800 చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాల్లోకి వెళ్ళితే....నిందితులు విజయవాడ, క్రొత్త రాజ రాజేశ్వరీ పేట చెందిన 1) గాదే కౌసల్య (24సం॥), 2) చింతా సన (26 సం॥), 3) చింతకాయల సుబ్బలక్ష్మి (35సం॥), 4) చింతా వినయ్ కుమార్ (24 సం॥) వీరు నలుగురు స్నేహితులు, వీరిలో చింతా సన మరియు చింతా వినయ్ కుమార్‌లు భార్య భర్తలు వీరు నలుగురు మద్యం, జూదం ఇతర చెడు వ్యసనాలకు అలవాటుపడి జల్సాలు చేయడానికి డబ్బు లేకపోవడంతో ఏదైనా నేరం చేసి సులువుగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో నలుగురు కలసి బి.ఆర్.టియస్ రోడ్డులో, పెట్రోల్ బంకు సమీపంలో ది.13.06.2017వ తేది రాత్రి 08.30 గంటల సమయంలో మోటారు బైక్‌పై వస్తున్న ఒక వ్యక్తిని గమనించిన నలుగురు నిందితులు మోటారు బైక్‌ను ఆపి అతన్ని చేతులతో కొట్టి ఆ వ్యక్తి దగ్గర పర్స్ లాకుని ఆ పర్సులో ఉన్న రూ.1000లు నగదును బలవంతంగా లాక్కుని అక్కడి నుండి పారిపోయారు. వీరిలో గాదే కౌసల్య (24సం॥), 2) చింతా సన (26 సం॥)లు హిజ్రాలు వీరు రాత్రి సమయంలో హైవేల ప్రక్కన నైటీల్లో ఉండి రోడ్డు పక్కన నిలబడి వచ్చేపోయేవారిని ఆకర్షించుచూ వారితో పకృతి విరుద్ధంగా కామవాచలను తీర్చుతూ డబ్బులను సంపాదించుకుంటూ వుంటారని వీరిని అరెస్టు చేయగా తెలిసింది.

ఈ రోజు ది.21.06.2017వ తేది విజయవాడ సిటీ, బి.ఆర్.టి.యస్ రోడ్డులో, నున్న వైపు పోవు రోడ్డులో సి.సి.యస్ పోలీసు వారికి రాబడిన పక్క సమాచరంమేరకు ఇద్దరు హిజ్రాలను ఒక ఆడ మనిషిని మరియు ఒక మగ మనిషిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.800 చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

---xx---